# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :138 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది:ఆదివారం 03-08-2025 | పేజీలు:4 వెల: 2.00


## ఆధారాలు దొరకగానే బిగ్ బాస్ అరెస్ట్..!

ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కామ్ కేసు సంచలనంగా మారింది.. ఇప్పటికే కీలక వ్యాఖ్యలు అరెస్ట్ కాగా.. ఈ కేసులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా అరెస్ట్ అవుతారనే ప్రచారం జరగుతోంది..అయితే, దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని అందరికీ తెలుసు.. ఏం ఆధారాలు లేకుండా ఎంపీని అరెస్టు చేయరన్నారు.. అయితే, బిగ్ బాస్ ను కూడా ఆధారాలు దొరకగానే అరెస్ట్ చేస్తారని పేర్కొన్నారు.. ఈ స్కామ్ లో సిట్ అన్ని ఆధారాలు సేకరిస్తుందని వెల్లడించారు పెమ్మసాని..ఇక, సూపర్ సిక్స్ తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పథకాలకు యాభై వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు పెమ్మసాని చంద్రశేఖర్.. గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు ఫించన్ పెంచడానికే ఐదేళ్లు పట్టింది.. గత ప్రభుత్వం రైతు భరోసా పదమూడు వేలే ఇచ్చింది. మేము ఇరవై వేలు ఇస్తామని చెప్పాం. కేంద్రంతో కలిపి మూడు విడతల్లో ఇస్తున్నాం అన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో చీటింగ్ చేశారు.. మా దగ్గర పక్కా ఆధారాలున్నాయి..




న్యూఢిల్లీ,దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన న్యాయ సదస్సులో లోక్?సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో చీటింగ్ జరిగిందని ఆరోపించారు.ఎన్నికల్లో జరుగుతున్న తప్పులను ఆరు నెలల పాటు స్టడీ చేసినట్లు తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో జరిగిన తప్పులను పూర్తి ఆధారాలతో నిరూపిస్తాం అని చెప్పుకొచ్చారు. ఒక నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తే అందులో 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షలు నకిలీ ఓట్లుగా తేలాయని చెప్పారు. సరిగ్గా ఎన్నికలు జరిగి ఉంటే ప్రస్తుతం బీజేపీ గెలిచిన సీట్ల కంటే 15 , 20 సీట్లు తక్కువ వచ్చి ఉండేవని.. అలా అయి ఉంటే ప్రధానిగా మోడీ ఉండేవారు కాదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.ఇక, దేశంలో రాజ్యాంగం ప్రకారం స్వతంత్రంగా పని చేయాల్సిన భారత ఎన్నికల సంఘానికి ప్రాణం లేకుండా పోయిందని రాహుల్ గాంధీ విమర్శించారు. 2014 నుంచే ఎన్నికల సిస్టం పై అనుమానాలు మొదలయ్యాయని చెప్పుకొచ్చారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేకపోయింది.. అత్యంత తక్కువగా ఓట్లు వచ్చాయి.. దాంతో మాకు ఆశ్చర్యమేసింది.. ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తే ఆధారాలు ఏంటి అని బదులిచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఈ మధ్య జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ వ్యవహారం మరింత స్పష్టమైంది.. అక్కడ జరిగిన లోక్?సభ స్థానాల్లో ఎక్కువ సీట్లు గెలిస్తే, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం.. లోక్?సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్యలో కోటి ఓట్లు ఎక్కువగా వచ్చే చేరాయి.. బీజేపీకి అనుకూలంగా ఉన్నవాళ్లను తీసుకువచ్చి ఓటర్లుగా చేర్చారు అని రాహుల్ గాంధీ వెల్లడించారు.అలాగే, ఎన్నికల సంఘం ఓట్ల జాబితా విషయంలో, ఎన్నికల సరళిపై ఎన్ని లేఖలు రాసిన ఫలితం లేదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. అంతేకాదు ఓట్ల జాబితాను పరిశీలిస్తే, కనీసం స్కాన్ చేయకుండా దాన్ని స్కాన్ ప్రూఫ్ ఇస్తున్నారని మండిపడ్డారు. ఏదేమైనా దేశంలో రాజ్యాంగం సరిగ్గా అమలయ్యేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. న్యాయవాదులు అందరూ లీగల్ గా పోరాడాలని పిలుపునిచ్చారు.

## సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్ : హస్తిన యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి అర్ధ శతకం సాధించారు.. 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్ అని పేర్కొంటూ సీఎంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారు. రేవంత్ ఢిల్లీ యాత్రలకు.. తెలంగాణకు ఏ సంబంధం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలన చేపట్టాక రేవంత్ చేసిన మూడు పనులు ఇవే.. మొదటి పని ఫ్లైటు టికెట్ బుక్ చేయడం! రెండో పని ఢిల్లీకి పోవడం! మూడో పని ఖాళీ చేతులతో తిరిగి రావడం! అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతన్నలు ఇబ్బందులను తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు.. రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు.. కాళేశ్వరం ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన లేదు అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు.. జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు రైతు భరోసా రాలేదు. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు.. దిగుతున్నాడు. “ఒక్కసారి కాదు.. రెండు సార్లు కాదు.. 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర. కానీ తెచ్చింది ఏమీ లేదు! శుష్కప్రియాలు.. శూన్య హస్తాలు. అయినను పోయి రావలె హస్తినకు అని పేర్కొంటూ రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి?? నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ.. దానికి బదులు దక్కింది మాత్రం ఫోటో షూట్లు, వీడియోలు. విందు రాజకీయాలు! అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు! అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## రాజకీయ లబ్ధి కోసమే 'ఆపరేషన్ సింధూర్'

కొత్తగూడెం, ఆగస్టు 02 : ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌పై చేసిన దాడిని బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుందని, పెహల్గాం దాడిలో వాళ్లలో ఎంత మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపారో కేంద్ర ప్రభుత్వం చెప్పలేకపోతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం సీపీఎం జిల్లా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ పై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం వద్ద సరైన సమాధానం. ప్రధానమంత్రి మోదీ తన అనుకూల మీడియాతో ప్రపంచానికి అబద్ధాలు వల్లెవేశారని కానీ అంతర్జాతీయ ఛానెళ్లు భారత ప్రభుత్వ మీడియాను అవహేళన చేశాయి. విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ హిందూ – ముస్లింలను రెచ్చగొడుతూ వక్ర బుద్ధిని చూపిస్తున్నారు. భారత్ – పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రచారం చేసుకుంటుంటే అది నిజమా? అబద్దమా? అని విపక్ష సభ్యులు అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఇది మోదీ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

**ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా**

ట్రంప్ మోదీకి మిత్రుడైనప్పటికీ 25 శాతం టారిఫ్ వేయడంలో వెనుకంజ వేయడం. ప్రస్తుతం బ్రిటన్‌తో జీరో టారిఫ్‌తో మోదీ ఒప్పందం చేసుకున్నారని, ఇది భవిష్యత్‌లో వ్యవసాయ ఆధారిత ఉత్పాదనలు, వస్తువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఓటర్ల తొలగింపు పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని, ఈసీ, బీజేపీ చేస్తున్న తీరును సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని, ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రస్తుతం ఒంటరిగా వెళ్లే ఆలోచనలో ఉన్నామని, అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు బాధ్య త తీసుకోవాలి**




సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడారు, ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత ప్లాన్‌తో నిర్మాణం పోలవరం ప్రాజెక్ట్‌తో భద్రాచలం కు తీవ్ర ముప్పు పొంచిఉందని, భద్రాద్రి దేవాలయం కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని నిజమైన అర్హులకే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై బీజేపీ దృష్టి సారించి అమలు పరిచే విధంగా కేంద్రంపై బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఒత్తిడి తేవాలన్నారు.సీతారామ ప్రాజెక్ట్ కు ముగ్గురు మంత్రులు ఇప్పటికీ నాలుగు సార్లు కుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్ట్ నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి నీళు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా రైతులతో కలిసి అవసరమైతే ఆందోళనలు ప్రభుత్వాన్ని ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవి కుమార్, జిల్లా కార్యదర్శి మెచ్చ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, ఏ జే రమేశ్, ఎం.జ్యోతి, కారం పుల్లయ్య, ఎం బి.నర్సారెడ్డి, లక్కి బాలరాజు ఉన్నారు.

## ప్రతి 'అసెంబ్లీ' నుంచి 20 నుంచి 30 వేల ఓట్లు మాయం



పాట్నా: బీహార్ లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అత్యవసరంగా ఓటర్ల జాబితాను సవరించింది. ఈ సవరించిన జాబితాను శుక్రవారం విడుదల చేసింది. ఈ క్రమంలో కొత్త జాబితాను చూస్తే పాత జాబితాలో ఉన్న ఓట్లను పెద్ద సంఖ్యలో తొలగించినట్లు తెలుస్తోందని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ ఆరోపించారు. దాదాపుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 20 నుంచి 30 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించారని తేజస్వి చెప్పారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది ఓట్లు మాయమయ్యాయని తెలిపారు. ఈ సంఖ్య బీహార్ మొత్తం ఓటర్లలో 8.5 శాతమని అన్నారు. ఎన్నికల సంఘం సవరించిన ఓటర్ల జాబితాకు సంబంధించి ఎప్పుడు ప్రకటన చేసినా చాలామంది ఓటర్లు ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని, చాలామంది ఓటర్లు మరణించారని, చాలామంది దొంగపేరుతో ఓట్లను పొందారని తెలిపేదని తేజస్వి గుర్తుచేశారు.కానీ ఈసారి మాత్రం ఈసీ తెలివిగా వ్యవహరించిందని అన్నారు. తొలగించిన ఓటర్ల అడ్రస్‌లుగానీ, బూత్ నెంబర్లు గానీ, ఎపిక్ నెంబర్లను గానీ వెల్లడించలేదని చెప్పారు. దాంతో పాత ఓటర్ల జాబితా నుంచి ఎవరి ఓట్లను తొలగించారనేది గుర్తించడానికి వీల్లేకుండా పోయిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఇటీవల బీహార్‌లో ఓటర్ల జాబితాను అత్యవసరంగా సవరించింది. అయితే ఈ సవరణపై ఆర్జేడీ సహా విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.అత్యవసర సవరణ పేరు బీజేపీ వ్యతిరేక ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని ఆరోపిస్తున్నాయి. పార్లమెంట్ ఉభయసభల్లో కూడా బీహార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దాంతో 10 రోజులపాటు ఉభయసభల కార్యకలాపాలు తుడిచిపెట్టుకుపోయాయి. సోమవారం ఉదయం 11 గంటలకు పార్లమెంట్ మాన్సూన్ సెషన్‌లో 11వ రోజు సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

## ట్రంప్‌కు ప్రధాని మోడీ భయపడుతున్నాడు..

హైదరాబాద్,ఫీజులు కట్టలేదని కొన్ని విద్యా సంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో స్టూడెంట్స్ ఇబ్బందులు పడుతున్నారు అని చెప్పుకొచ్చారు.సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాను.. అనేక ఆడంబరాలకు ఖర్చు పెడుతున్నారు.. విద్యార్థులకు చెల్లించాల్సినవి మీకు ఎక్కువయ్యాయా అని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు సీఎంలు కూడా స్టూడెంట్స్ విషయంలో అసలు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఇక, కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రభుత్వం చేతిలోకి వచ్చింది.. ముగ్గురు సభ్యుల కమిటీ వేసింది తెలంగాణ ప్రభుత్వం.. వీరి నివేదికను పూర్తిగా స్టడీ చేసి.. సలహాలు ఇస్తారు.. అబద్ధాలను చాలా అందంగా చెప్పగలిగే నైపుణ్యం దేశంలో ఇద్దరికీ చాలా బాగా తెలుసు అది ఒకటి మోడీ, రెండు కేసీఆర్.. కాళేశ్వరం ప్రాజెక్టునీ అతను ఇష్టానుసారంగా నిర్మాణం చేయించాడు అని నారాయణ విమర్శించారు.ఇక, కర్ణాటకలోని పవిత్ర దేవాలయంగా భావించే ధర్మశాలలో అసలు ఏం జరుగుతుంది? అని సీపీఐ నారాయణ ప్రశ్నించారు. దాదాపుగా 400 మందిని అక్కడ చంపి పాతేశారు.. ఇప్పుడు ఎముకలు బయట పడుతున్నాయి.. యాద్యూరప్ప ప్రభుత్వం ఉన్నప్పుడు పట్టించుకోలేదు.. కాంగ్రెస్ సర్కార్ ఉంది కాబట్టి కనీసం సిట్ వేసి విచారణ చేస్తున్నారు.. కర్ణాటక హైకోర్టు తీర్పునీ స్వాగతిస్తున్నామన్నారు. ఇక, బీజేపీ వాళ్ళు ఆత్మన్యూనతా భావనలోకి వెళ్ళిపోతున్నారు.. బ్లాక్ స్పాట్ విధానం అమలు చేస్తున్నారు.. ధర్మశాలనీ దేవాదాయ శా కి హ్యాండ్ ఓవర్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం అక్కడ జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ట్రస్టీని అరెస్ట్ చెయ్యాలని కోరారు. తాజాగా, కాశ్మీర్ లో పర్యటించాను.. పహల్గాం వెళ్ళాలి అనుకున్నాము.. కానీ ఆర్మీ వాళ్లు ఆంక్షలు పెట్టడంతో వెళ్ళలేకపోయాం.. పహల్గాం దాడిలో ఉన్న టెర్రరిస్టులను ఒక్కరిని కూడా మోడీ ప్రభుత్వం చంపలేదు.. మొన్న పార్లమెంట్ ప్రారంభానికి ముందు రోజు ఒక ఉగ్రవాదిని చంపారు.. ఇన్నాళ్లుగా వాళ్లు దొరకలేదా అని కేంద్రాన్ని అడిగారు. వాళ్ళు నిజంగా టెర్రరిస్టులేనా కాదా అనేది మరొక అంశం అని నారాయణ చెప్పుకొచ్చారు.అయితే, అమెరికా అధ్యక్షుడు టెర్రరిజాన్ని వ్యతిరేకించారు.. కానీ పాకిస్తాన్ ను తప్పుబట్టలేదు అని నారాయణ పేర్కొన్నారు. ట్రంప్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నా.. భారత ప్రధాని ఒక్కమాట మాట్లాడడం లేదు.. ట్రంప్ నేనే ఆపాను యుద్ధాన్ని అంటాడు.. మన ప్రధాని నోరు తెరవడు.. ఎందుకంత భయం.. బానిస లాగా ఎందుకు భావించడం అని అడిగారు. మోడీ తన విధానాలను మార్చుకోవడం లేదు.. దేశవ్యాప్తంగా స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే త్రిపురలో ప్రారంభించారు.. ఏపీలో కూడా అమలుకు సిద్ధమయ్యారు.. త్రిపురలో రైతులతో మాట్లాడితే.. గతంలో నెలకు 150 రూపాయల బిల్లు వచ్చేదని.. ఇప్పుడు 80 వేలు వస్తుందని చెబుతున్నారు.. స్మార్ట్ మీటర్ కాదు అది విష్ణు చక్రం.. అంత స్పీడ్ గా తిరుగుతోంది.. బిల్లులు కూడా అలాగే వస్తున్నాయని ఆరోపించారు. త్వరలో మా పార్టీ జాతీయ మహాసభలు జరగబోతున్నాయి.. ఇండియా కూటమిలో కూడా లోపాలు ఉన్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు.



## హిందువులను టెర్రరిస్టులుగా యూపీఏ ప్రభుత్వం చూపించింది..



మెదక్ : మెదక్ లోని రామాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ క్రమంలో హిందూ సంఘాలు, అఖిలపక్ష నాయకులు రామాలయం వద్దకు భారీగా వచ్చారు. దేవాదాయ శాఖ పరిధిలోకి ఆలయాన్ని తీసుకునేందుకు అధికారుల ప్రయత్నం చేశారు.అధికారులను అఖిలపక్ష నాయకులు, హిందుసంఘాలు అడ్డుకున్నాయి. దీంతో అధికారులు, పోలీసులు అఖిలపక్ష నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. ఇక, ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దేవాదాయ శాఖ పరిధిలోకి ఆలయాన్ని తీసుకోవద్దంటూ ఆందోళన చేశారు.ఇక, మెదక్ లో వివాదానికి కారణమైన రామాలయాన్ని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ రామలయాన్ని ఎండోమెంట్ లోకి ఎలా తీసుకుంటారు అని ప్రశ్నించారు. తెలంగాణలో ధూప దీప నైవేథ్యాలకు నోచుకోని ఎన్నో గుళ్లు ఉన్నాయి.. వాటిని తమ అధీనంలోకి తీసుకుని బాగు చేయాలని కోరారు. గతంలో హిందువులను టెర్రరిస్టులుగా అప్పట్లో యూపీఏ సర్కార్ చూపించింది అని ఆరోపించారు. పాకిస్థాన్ ఏజెంట్ లుగా యూపీఏ నేతలు మారారు.. హిందువుల్లో ఐక్యత తక్కువగా ఉంటుందనే అధికారంలో ఉండే పార్టీలు ఇలా చేస్తున్నాయని పేర్కొన్నారు. జమ్మూకాశ్మీర్ లో ఆర్మీ సైనికులు తమ ప్రాణాలకు తెగించి పని చేస్తారు అని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## నాలాల్లో ఆటంకాలు ఉండొద్దు..

హైదరాబాద్ : వరదనీరు సున్నం చెరువులో కలిసేలా మురుగునీరు కిందకు పోయేలా నాలాల నిర్మాణం ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులకు సూచించారు. బోరబండ, సున్నం చెరువు ప్రాంతాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. అల్లాపూర్, బోరబండ డివిజన్లను కలుపుతూ సాగే నాలాలను విస్తరించాలన్నారు. పద్మావతినగర్ వద్ద నాలాను ఆక్రమించి ఇటీవల నిర్మించిన షెడ్లను తొలగించాలని స్థానికులు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. బోరబండ మీదుగా హైటెన్షన్ రోడ్డులో ఆక్రమణలను ఆయనకు చూపించారు. నిబంధనల ప్రకారం ఆక్రమణలను తొలగించి రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ సూచించారు. అనంతరం బండ్లగూడ, జలపల్లి పరిసరాల్లోని పెద్దచెరువు, హుందాసాగర్ చెరువులను పరిశీలించారు. డ్రోన్ ఎగురవేసి మొత్తం చెరువు స్వరూపాన్ని చిత్రీకరించాలన్నారు.

**టీఎన్‌జీఓ కాలనీలో..**



టీఎన్‌జీఓ కాలనీలోని మణికొండ జాగీర్ పరిధిలోకి వచ్చే ముసాయికుంట, గౌలిదొడ్డిలోని గౌసాయికుంటలను రంగనాథ్ పరిశీలించారు.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



తిరుమల : కేంద్ర రోడ్డు రవాణా , ప్రముఖ మంత్రి నితిన్ గడ్కరీ ( నితిన్ గడ్కరీ ) శనివారం తిరుమలలో ( తిరుమల) శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్ర మంత్రికి ఆలయ మర్యాదల ప్రకారం ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ పూజారులు గర్భగుడి వరకు తీసుకెళ్లి దర్శనం అనంతరం, రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి ఫోటో, తీర్థ ప్రసాదాలను. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాధం చేశారు .

## సంపాదకీయం

ఆదివారం 03-08-2025

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటేనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులను సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొందించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచన నలు దిశ ఆచరణకు సిద్ధపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరింతగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలను చూశాక శిక్షిత సిబ్బందది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్థితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఏపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన అగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకుపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు తగినంత వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్తు బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# సుంకాలు... శాపనార్థాలు!

వాషింగ్టన్,రాక తప్పదనుకుంటున్న ముప్పు ముంగిట్లోకొచ్చింది. అమెరికా అధ్యక్షపీఠం అధిష్ఠించింది మొదలు నిలకడలేనితనంతో, పొంతనలేని వ్యాఖ్యలతో మిత్రుల్ని, వ్యతిరేకుల్ని కూడా సమానంగా ఇరకాటంలో పడేస్తున్న డోనాల్డ్ ట్రంప్... గతంలో హెచ్చరించినట్టే సుంకాల మోత మోగించారు. శుక్రవారం నుంచి భారత్ నుంచి వచ్చే సరుకులపై 25 శాతం సుంకాలు విధిస్తామని, ఇవిగాక రష్యా నుంచి ముడిచమురు, రక్షణ సామగ్రి కొంటున్నందుకు అదనంగా జరి మానా ఉంటుందని ప్రకటించారు. అది ఎంత శాతమో చెప్పకపోయినా రష్యాతో వాణిజ్యం సాగించే భారత్, చైనాలపై 500 శాతం వరకూ అదనపు సుంకాలుంటాయని ఆయన లోగడ ప్రకటించారు. కనుక ఈ సుంకాల కన్నా జరిమానా వాటాయే ఎక్కువుంటుందని అంచనా వేయొచ్చు. తన ఆదేశాలను ఔదలదాల్చనందుకు మన ఆర్థిక వ్యవస్థను 'మృత ఆర్థిక వ్యవస్థ'గా దూషించారు. అనాల్సిన వన్నీ అన్నాక 'ఇంకా భారత్‌తో చర్చలు జరుగుతున్నాయి. ఏం జరుగుతుందో చూద్దాం' అని ముక్తాయించారు. ఆయన హుకుం అమలైతే వస్త్రాలు, రొయ్యలు, ఆభర ణాలు, వజ్రాలు, తోలు ఉత్పత్తులు వగైరాలపై తీవ్ర ప్రభావం పడుతుందనీ, ఆ రంగాల్లో ఉపాధి దెబ్బతింటుందనీ నిపుణుల అంచనా. ఈ రంగాల్లో 8,700 కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులుంటున్నాయి. ఈ ఏడాది జీడీపీ 6.5 శాతానికి మించి వుండొచ్చని అంచనాలున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అది బాగా తగ్గవచ్చంటున్నారు. ట్రంప్‌కు దౌత్య మర్యాదల సంగతి అటుంచి వ్యక్తిగా ఎలా మెలగాలో కూడా తెలియదు. బహిరంగ బెదిరింపులకు దిగటం, అన్యాయమని అందరికీ తెలిసేలా ప్రవర్తించటం ఆయన నైజం. బ్రెజిల్ సంగతే తీసుకుంటే అక్కడ ఆ మధ్య అధికారం కోల్పోయిన బోల్సొనారో ఆయ నకు ఇష్టుడు. కనుక అతనిపైవున్న నేరారోపణలు ఉపసంహరించి వదిలేయమని తాఖీదు పంపారు. అంగీకరించనందుకు అదనపు సుంకాలు విధించారు. దేశాలకు సార్వభౌమత్వం ఉంటుందనీ, దానికి లోబడి సంబంధాలు నెరపాలనీ ఆయన భావించరు. వాణిజ్య ఒప్పందాలు సాకారం కావాలంటే వాటిని కుదుర్చుకోదల్చుకున్న రెండు పక్షాలకూ పరస్పర విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఓపిగ్గా చర్చించాలి. బ్రిటన్‌తో మనకు ఇటీవల కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమే ఇందుకు ఉదాహరణ. దాదాపు మూడేళ్లపాటు ఆ ఒప్పందంపై చర్చలు సాగాయి. ఒప్పందం అన్నాక ఇచ్చిపుచ్చుకోవడాలుంటాయి. 'మేం పుచ్చుకుంటాం... ఇవ్వం' అంటున్నారు. 'మాతో ఒప్పందానికి భారత్ సుముఖంగా వుంది... ఇక సంతకాలే తరువాయి' అంటూ చాన్నాళ్ల క్రితమే మన ప్రభుత్వం తరపున తానే ప్రకటించారు. ట్రంప్ ఆగ్రహావేశాలకు వేరే కారణాలున్నాయి. మన సాగు, పాడి రంగాలను పరిరక్షించేందుకు అమెరికా నుంచి వచ్చే ఆ ఉత్పత్తులపై మన దేశం అధిక సుంకాలు విధిస్తోంది. ఇందులో సహేతుకత ఉంది. అమెరికాలో ఆ రంగాలకు భారీ సబ్సిడీలుంటాయి. దాంతో




తమ ఉత్పత్తుల్ని వేరే దేశాల్లో కారుచౌకగా అమ్ముకోవటానికి వీలుంటుంది. అమెరికాతో పోలిస్తే మన సబ్సిడీలు చాలా తక్కువ. అవి రైతులకు లాభదాయకం కాకపోగా, ఆ రెండు రంగాల్లోనూ వ్యయం విపరీ తంగా పెరిగింది. రైతులు అధిక వడ్డీకి బయట అప్పులు చే యాల్సి వస్తోంది. తీరా గిట్టుబాటు ధర లభించక, అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ట్రంప్ ఒత్తిడి చేస్తున్నట్టు అధిక సుంకాలు తొలగిస్తే ఈ సంక్షోభం మరింత పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆసరాగా ఉన్న ఆ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. నిజానికి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చేరినప్పుడే మన పాలకులు నిక్కచ్చిగా ఉండాల్సింది. కానీ దాటవేత ధోరణి ప్రదర్శించారు. రష్యాతో వాణిజ్యంపైనా ఇంతే. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలన్నట్టు ఉంటే వేరుగా ఉండేది. కానీ మన దేశం వారి ఆదేశాలు పాటించింది. 2009%-%13 మధ్య మన ఆయుధ కొనుగోళ్లలో రష్యా వాటా 76 శాతం. అదిప్పుడు 36 శాతానికి పడిపోయింది. దీన్ని ఆపేయాలని, తన ఎఫ్%-%35 యుద్ధ విమానాలు, ఎంక్యూ-9బి డ్రోన్లు, పీ-81 సాగర ప్రాంత గస్తీ విమానాలు కొనితీరాలని అమెరికా ఒత్తిడి తెస్తోంది. నిజానికి భారత్‌కు ఆయుధ అమ్మకాలపై 1960 ప్రాంతాల్లో అమెరికా నిషేధం విధించబట్టే రష్యాపై ఆధారపడటం పెరిగింది. ముడి చమురు విషయానికొస్తే మొన్న ఫిబ్రవరికి రష్యా నుంచి కొనుగోళ్లు 25 శాతం మేర పడిపోయాయి. అదే సమయంలో అమెరికా నుంచి కొనుగోళ్లు వంద శాతం పెరిగాయి. తన అంధభక్త గణాన్ని సంతృప్తిపరచటం కోసం, ఓటుబ్యాంకు పెంచుకోవటం కోసం ట్రంప్ దశాబ్దాల తరబడి ఎంతో ఓపిగ్గా నిర్మించుకుంటూ వచ్చిన ఇరు దేశాల సంబంధాలపైనా గొడ్డలి వేటు వేశారు. దీని పర్యవ సానాలు మనపై ఉన్నట్టే, అమెరికాపైనా ఉంటాయి. ఆయన ధోరణి మారకపోతే మన ఆర్థిక వ్యవస్థ మాటేమోగానీ... అమెరికా ఆర్థిక వ్యవస్థ 'మృతప్రాయం' కావటం ఖాయం.

# ఉప ఎన్నికలు వస్తాయా? సుప్రీం తీర్పు నేపథ్యంలో స్పీకర్ ముందు ఆప్షన్లు అవే!



హైదరాబాద్, తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపుగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. దేశంలోని రెండు రాజ్యాంగ వ్యవస్థలకు సంబంధించిన అంశంగా ఉన్న ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో జస్టిస్ గవాయ్ బెంచ్ సుదీర్ఘ వాదనలను విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలంగాణ స్పీకర్ ను ఆదేశించింది. ఏండ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను పెండింగ్‌లో ఉంచడం సరికాదని స్పష్టం చేసింది. అలాగే పార్లమెంటు కూడా ఫిరాయింపు చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న పిటిషన్ల వినతిని కోర్టు తిరస్కరించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఆక్టోబర్ 31లో ఫిరాయింపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనర్హతపై నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్యత ఏర్పడింది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడనుందా? ఉప ఎన్నికలు వస్తాయా? స్పీకర్ ముందు ఉన్న ఆప్షన్స్ ఏంటి? అనే అంశంలో జోరుగా చర్చలు సాగుతున్నాయి.

3 నెలల తర్వాత ఉప ఎన్నికలు వస్తాయా?

బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు విడతలవారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. దీనిపై సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ చేసిన సుప్రీంకోర్టు ఇవాళ తీర్పును వెల్లడించింది. మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ తన నిర్ణయాన్ని మూడు నెలల్లోపుగా ప్రకటించాలి. అంటే ఈ పిటిషన్ల ఆధారంగా స్పీకర్ ఆ పదిమందిని అనర్హులుగా ప్రకటిస్తే ఉప ఎన్నికలు వస్తాయి. లేకపోతే ఉప ఎన్నికలు రావు. అది స్పీకర్ తీసుకొనే నిర్ణయం ఆధారంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

స్పీకర్ ముందున్న ఆప్షన్స్ ఏంటి?

మూడు నెలల్లోపుగా బీఆర్ఎస్ పిటిషన్లపై స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించాలని సుప్రీంకోర్టు తీర్పు చెబుతోంది. అనర్హత పిటిషన్ల ఆధారంగా ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవచ్చు.. తీసుకోకపోవచ్చు.. ఇది స్పీకర్ ఇష్టం. మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే బీఆర్ఎస్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసే అవకాశం లేకపోలేదని అంటున్నారు. మరోవైపు ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పీకర్ రివ్యూ పిటిషన్ కూడా దాఖలు చేసేందుకు అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో ఇలాంటి పిటిషన్లపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, తెలంగాణ, విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా నిర్ణీత కాల వ్యవధిలో నిర్ణయం తీసుకున్న సందర్భాలు లేవు. సుప్రీంకోర్టు తీర్పుపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ జీ ప్రసాద్ కుమార్ న్యాయ నిపుణులతో చర్చించారు. అనర్హత పిటిషన్లకు సంబంధించి ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్టు స్పీకర్ తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోననే సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఎమ్మెల్యేలు ఏమంటున్నారు?

అనర్హత వేటు పడకుండా ఉండేందుకు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి సికింద్రాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన దానం నాగేందర్ సహా మిగిలిన 9 మంది ఎమ్మెల్యేలపై కూడా బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా అందించినట్టు గులాబీ పార్టీ చెబుతోంది. తమ తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం సీఎం వద్దకు వెళ్లినట్టు ఎమ్మెల్యేలు చెబుతున్నారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు చెబుతున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీసులపై కూడా తాము బీఆర్ఎస్ లోనే ఉన్నామని ఎమ్మెల్యేలు అఫిడవిట్ దాఖలు చేశారు. మీడియా సమావేశాల్లో కూడా తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమని ప్రకటించారు. ఇప్పటికే ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసులకు సమాధానాలు ఇవ్వాలి. అయితే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన నిధుల కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీఎం వద్దకు వెళ్లిన సమయంలో తమకు కండువా కప్పితే పార్టీలో చేరినట్టా అని స్పీకర్ ముందు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు చెప్పే అవకాశం ఉంది. తాము కాంగ్రెస్ లో చేరినట్టు ఆధారాలు కూడా చూపాలని కోరవచ్చు. ఇందుకు సంబంధించి కోర్టుకు సమర్పించిన ఆధారాలు, మీడియా ప్రకటనలను కూడా స్పీకర్ కు చూపే అవకాశం ఉంది. అదే సమయంలో బీఆర్ఎస్ కూడా ఈ పది మంది పార్టీ మారినట్టు మీడియాలో వచ్చిన వార్తలు, ఇతర ఆధారాలను కూడా స్పీకర్ ముందుంచి తమ వాదనను వినిపించే అవకాశం ఉంది. అయితే ఇరువాదనలు విన్న తర్వాత స్పీకర్ నిర్ణయం తీసుకొంటారు. స్పీకర్ నిర్ణయం ప్రకారం తాము నడుచుకుంటామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఉప ఎన్నికలను పార్టీలు నిర్వహించవని మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చెప్పారు. అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నట్టు స్పీకర్ కార్యాలయం నోటిఫై చేసి ఈసీకి ఆ వివరాలు పంపాలి. అప్పుడే ఉప ఎన్నికలపై ఈసీ నిర్ణయం తీసుకుంటుంది.

గత 10 ఏళ్లలో ఏం జరిగింది?

తెలంగాణలో గతంలో కూడా ఇలానే ఫిరాయింపులు జరిగాయి. 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో 15 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ గెలిచింది. ఆప్పట్లో ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ఒక్కొక్కరుగా 12 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వీడారు. టీడీపీ శాసనసభపక్షాన్ని బీఆర్ఎస్ (అప్పట్లో టీఆర్ఎస్)లో విలీనం చేస్తున్నామని స్పీకర్‌కు లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా టీడీపీ శాసనసభపక్షం టీడీపీలో విలీనం అయిందని అప్పటి స్పీకర్ ప్రకటించారు. అప్పట్లో టీడీపీ తరపున గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కేసీఆర్ తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. టీడీపీ శాసనసభపక్షాన్ని బీఆరెస్‌లో విలీనం చేయడంపై అప్పట్లో టీడీపీలో ఉన్న రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2017లో రేవంత్ రెడ్డి టీడీపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. 2018 ఎన్నికల్లో టీడీపీ నుంచి సండ్ర వెంకట వీరయ్య, ఆర్ కృష్ణయ్య మాత్రమే మిగిలారు. టీడీపీ కంటే ముందే బీఎస్పీ తరపున గెలిచిన ఇంద్రకరణ్ రెడ్డి, కోనేరు కోనప్ప బీఎస్పీ శాసనసభపక్షాన్ని బీఆర్ఎస్‌లో విలీనం చేశారు. 2018లో తెలంగాణలో రెండోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. ఈ సమయంలో కాంగ్రెస్ , టీడీపీ శాసనసభపక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయి. కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అప్పట్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని కేసీఆర్ తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కాంగ్రెస్ శాసనసభపక్షాన్ని బీఆర్ఎస్‌లో విలీనం చేస్తున్నట్టు లేఖలు ఇచ్చారు. దీనిపై కాంగ్రెస్‌లో ఉన్న ఎమ్మెల్యేలు స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. కోర్టును కూడా ఆశ్రయించారు. అయితే ఈ తీర్పు ఆధారంగా రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి.

## జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త: మాణిగం ఠాకూర్

అమరావతి, మాజీ సీఎం, వైకాపా అధినేత జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త అని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ వ్యాఖ్యానించారు. మద్యం ముడుపుల కేసులో రూ.11 కోట్లు దొరకటంపై ఆయన స్పందించారు. 'తొలి విడతలో రూ.11 కోట్ల మద్యం ముడుపులు పట్టు-బడ్డాయి. జగన్ చేసిన దోపిడీ నగదు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉంది. మొత్తం రూ. 3,500 కోట్ల స్కామ్ జరిగింది. మద్యం ముడుపులతోనే సినిమాలు, ఆస్పత్రులు నిర్మించారు. ఆ డబ్బుతోనే షెల్ కంపెనీలు ఏర్పాటు- చేశారు.

# పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

న్యూఢిల్లీ, పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ అఖండ-2 మూవీలో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలోని 4వ చిత్రమిది. అఖండ-2 బ్లాక్ బస్టర్ మూవీ అఖండకు సీక్వెల్. కాగా, ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానున్నట్లు- సమాచారం.

# పార్టీపై సజ్జల పెత్తనం కోరుకుంటున్నారా?

అమరావతి,జగన్ జైలుకెళ్లడం ఖాయం అని దాదాపుగా డిసైడ్ చేశారు సజ్జల. ఆయన తొలిసారి జైలుకెళ్లినప్పుడే పార్టీని బలంగా నడిపామని, ఇప్పుడు కూడా అదే చేస్తామంటూ ధీమాగా చెబుతున్నారు. గతంలో జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీకి బలం లేదని, అప్పుడే ఆయన ఆదేశాల ప్రకారం అద్భుతంగా నడిపామని, ఇప్పుడు పార్టీ చాలా బలంగా ఉందని, ఈసారి పార్టీని నడిపిండచం పెద్ద లెక్కేమీ కాదన్నారు. మహా అయితే 40 రోజులు లేదా 4 నెలలు జగన్ ని జైలు లో పెట్టగలరని, ఆయన బయటకొచ్చిన తర్వాత తిరిగి ఉధృతంగా పోరాటం చేస్తామన్నారాయన.

డిసైడ్ అయ్యారా..?

పార్టీ అధినేత జైలుకి వెళ్తే మైలేజీ పెరుగుతుందని వైసీపీ నేతలు భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. అందుకే పదే పదే జగన్-జైలు అనే పదాలను టీడీపీకి మించి వారే వల్లె వేస్తున్నారు. ఇప్పటికే అంబటి రాంబాబు, పేర్ని నాని, రోజా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఇప్పుడు సజ్జల కూడా జగన్ జైలుకెళ్లడం ఖాయం అనే విధంగా మాట్లాడారు. లిక్కర్ స్కామ్ లో జరుగుతున్న విచారణ స్పీడ్ చూస్తే ఇదే నిజమనిపిస్తోంది. సాక్షాత్తూ వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ కావడం, రిమాండ్ లో ఉండటంతో నెక్స్ట్ బిగ్ బాస్ జైలుకెళ్లడం ఖాయం అని అంటున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అంత సీన్ క్రియేట్ చేస్తుందా లేదా అనేది చూడాలి. జగన్ ని జైలుకి పంపితే రాజకీయంగా అది ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనే చర్చ మొదలవుతుంది. గతంలో చంద్రబాబుని జైలుకి పంపించి కక్ష తీర్చుకున్నాం కానీ, అప్పుడే వైసీపీ ఓటమి ఖాయమైందని కొంతమంది ఆ పార్టీ నేతలే చెప్పడం విశేషం. సరిగ్గా ఇప్పుడు కూటమి కూడా అలాంటి తప్పు చేసి, జగన్ కి అవకాశం ఇస్తుందా అనేది ప్రశ్నార్థకం.

సజ్జలకు లాభం ఏంటి..?

ఇప్పటికే పార్టీని సజ్జల గుప్పెట్లో పెట్టుకున్నారనే ప్రచారం ఉంది. జగన్ తర్వాత ఆయన నెంబర్-2. విజయసాయిరెడ్డి కూడా బయటకు వెళ్లిపోయారు కాబట్టి ఇక సజ్జలకు పెద్దగా కాంపిటీషన్ లేదు. ఆ మాటకొస్తే విజయసాయి బయటకు వెళ్లేటప్పుడు కూడా పరోక్షంగా సజ్జలను టార్గెట్ చేశారు. జగన్ చుట్టూ కోటరీ ఉందని, వారి వల్లే తమలాంటి వాళ్లు ఇబ్బంది పడ్డారని అన్నారాయన. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సకల శాఖ మంత్రి అనిపించుకున్నారు సజ్జల. ఆయనపై ఎన్ని విమర్శలు వచ్చినా, పార్టీకి నష్టం జరుగుతుందని నేతలు చెవిలో పోరు పెట్టినా జగన్ పట్టించుకోలేదు. ఈ దశలో జగన్ జైలుకి వెళ్తే పార్టీ వ్యవహారాలన్నీ సజ్జలే ముందుండి నడపాలి. ఆదే జరిగితే జగన్ బయటకొచ్చే వరకు పార్టీకి ఆయనే పెద్ద దిక్కు. ఆ తర్వాత కూడా ఆయన స్థానం మరింత పదిలం అవుతుంది. ఒకవేళ జగన్ ని వరుస కేసులు చుట్టుముడితే ఇక వైసీపీలో సజ్జలకు తిరుగుండదు. అందుకే ఆయన ఇలాంటి కామెంట్లు చేశారని వైరి వర్గాలంటున్నాయి. పార్టీపై పెత్తనం కోరుకుంటున్న సజ్జల జగన్ జైలుకెళ్తారంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేస్తున్నారని తెలుస్తోంది.

# 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ

న్యూఢిల్లీ,జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

న్యూఢిల్లీ,దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్లు- పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ ట్రూత్ సోషల్‌లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు'అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు- ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్లు- స్పష్టం చేశారు. 'ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది'అంటూ ఆక్షేపించారు.

## చొరబాటుదారులా..శరణార్థులా?

న్యూఢిల్లీ,రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించడం అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులలో.. శరణార్థుల్లో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరపున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు- సమాచారం.

## ఆత్మవిశ్వాసం ఫలిస్తుందా?

చెన్నై:తమిళ సినీ రంగంలో అగ్రతారగా వెలుగొందుతున్న విజయ్, తన రాజకీయ పార్టీ టీవీకే (తమిళగ వెల్లూత్తల కజగం)తో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ప్రకటించడం తమిళనాట చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రకటన కేవలం ఒక ఆశ కాదని, ప్రజల ఆకాంక్ష అని విజయ్ బలంగా నమ్ముతున్నారు. ఇంతటి ఆత్మవిశ్వాసానికి దారితీసిన అంశాలను లోతుగా పరిశీలిద్దాం.

-చరిత్ర పునరావృతమవుతుందా?

విజయ్ తన వాదనకు బలం చేకూర్చేందుకు గతంలోని ఉదాహరణలను ప్రస్తావించారు. 1967, 1977 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త పార్టీలు అధికార పార్టీలను ఓడించిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. ఈ వాదనలో కొంత నిజం లేకపోలేదు. తమిళనాడు రాజకీయ చరిత్రలో ప్రజలు కొత్త నాయకత్వాన్ని, కొత్త సిద్ధాంతాలను ఆదరించిన సందర్భాలు ఉన్నాయి. అన్నాదురై, ఎం.జి.ఆర్. వంటి నాయకులు ద్రవిడ ఉద్యమ నేపథ్యంతో రాజకీయాల్లోకి వచ్చి అద్భుత విజయాలు సాధించారు. అయితే ఆనాటి సామాజిక, రాజకీయ పరిస్థితులు నేటితో పూర్తిగా వేరు. అప్పుడు ద్రవిడ ఉద్యమం బలంగా ఉండి, ప్రాంతీయ ఆత్మగౌరవం అనే భావన బలంగా ఉండేది. నేడు రాజకీయ స్పృహ పెరిగి, సమస్యలు మరింత సంక్లిష్టంగా మారాయి.

-ప్రజల ఆశయం VS విజయ్ అభిప్రాయం

"ఇది కేవలం నా అభిప్రాయం కాదు, ఇదే ప్రజల ఆశయం" అని విజయ్ చెప్పడం అతని రాజకీయ వ్యూహంలో ఒక భాగం. సినీ తారగా విజయ్ కు ఉన్న ప్రజాదరణ, అభిమాన బలం అపారం. తమిళనాడులో అభిమానులు తమ నాయకులను దైవంగా భావించే సంస్కృతి ఉంది. ఈ అభిమాన బలాన్ని ఓట్లుగా మలచుకోవాలనేది విజయ్ ప్రధాన లక్ష్యం. అయితే, అభిమానం ఓటుగా మారడానికి చాలా అంశాలు ప్రభావితం చేస్తాయి. కేవలం సినీ గ్లామర్ తో ఎన్నికల్లో గెలిచిన సందర్భాలు చాలా తక్కువ. ప్రజలు తమ నిజ జీవిత సమస్యలకు పరిష్కారాలను కోరుకుంటారు, కేవలం స్టార్ డంను కాదు.

-అన్నాదురై అడుగుజాడల్లో

అన్నాదురై రాజకీయ సిద్ధాంతాలను ప్రస్తావిస్తూ, ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి అవసరాలపై దృష్టి సారిస్తామని విజయ్ చెప్పడం సానుకూల పరిణామం. అన్నాదురై ప్రజా సమస్యలపై దృష్టి సారించి, వారి ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేశారు. ఆయన ప్రజల మనిషిగా పేరు పొందారు. విజయ్ కూడా అదే మార్గంలో నడవాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే అన్నాదురై కు ఉన్న సైద్ధాంతిక బలం, దశాబ్దాల రాజకీయ అనుభవం విజయ్ కు లేవు. ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి అన్నాదురై అనుసరించిన శైలిని, నిబద్ధతను విజయ్ ఎంతమేరకు ప్రదర్శిస్తాడన్నది ప్రశ్నార్థకం.

సాంకేతికతతో ప్రజా మద్దతు:

My TVK యాప్ ను ప్రారంభించడం విజయ్ ఆధునిక దృక్పథాన్ని సూచిస్తుంది. ఈ యాప్ ద్వారా కార్యకర్తలు ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పరచుకుని,

# బనకచర్ల ప్రాజెక్ట్ మొబిలైజేషన్ అడ్వాన్స్‌తో సరి!

హైదరాబాద్,అన్ని అనుమతులు వచ్చి, పనులు ప్రారంభించే సమయంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు కీలకం. ఇవి ప్రాజెక్టు మొత్తం వ్యయంలో దాదాపు 30 శాతం వరకూ ఉంటాయి. టెండర్లు ఖరారైతే.. 30 శాతం సొమ్ము కాంట్రాక్ట్ సంస్థకు అందుతాయి. ఇప్పటికే ఆంధ్ర మేధావులు.. ఇది కాంట్రాక్టర్లకు లబ్ధి కలిగించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు అని ఆరోపణలు చేస్తున్నారు. ఈ కోణంలో చూస్తే.. మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు, దాని కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టును చేపట్టాలనుకుంటున్నారా? అనే అనుమానాలను సాగునీటి రంగ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. బనకచర్ల లింకేజ్ ప్రాజెక్ట్! దీని వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఒనగూరేదేమీ లేదని అక్కడి మేధావులే మొత్తుకుంటున్నారు. అది బడా కాంట్రాక్టర్ మదిలో ఉద్భవించిన ఆలోచనగా చెబుతున్నారు. అది మరో కాళేశ్వరం తరహాలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న లింకు కెనాల్స్ అభివృద్ధి చేసుకుంటే అంతకు మించిన ప్రయోజనాలు ఉంటాయని నీటిపారుల రంగ నిపుణులు కూడా స్పష్టంచేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ రాయలసీమకు అవసరం లేదని, శ్రీశైలం నుంచి వచ్చే నీళ్లు రాయలసీమకు సరిపోతాయన్న ఉద్దేశాన్ని తెలియజేయడానికి ఆగస్ట్ 4 నుంచి 6వ తేదీ వరకు ఆయా ప్రాజెక్ట్‌ల పర్యటనకు వెళుతున్నట్లు ఆంధ్ర మేధావులు ప్రకటించారు. మరోవైపు బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. కానీ.. ఏపీ ప్రభుత్వం మాత్రం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకే వెళ్లాలని చూస్తుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పౌర సమాజం, మేధావులు వద్దంటున్న ప్రాజెక్టును చేపట్టడం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఏ ప్రాజెక్టు చేపట్టాల్సి వచ్చినా.. అన్ని అనుమతులు వచ్చి, పనులు ప్రారంభించే సమయంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు కీలకం. ఇవి ప్రాజెక్టు మొత్తం వ్యయంలో దాదాపు 30 శాతం వరకూ ఉంటాయి. ఒకసారి టెండర్లు ఖరారైతే.. ఈ 30 శాతం సొమ్ము సదరు కాంట్రాక్ట్ సంస్థకు అందుతాయి. ఇప్పటికే ఆంధ్ర మేధావులు.. ఇది కాంట్రాక్టర్లకు లబ్ధి కలిగించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు అని ఆరోపణలు చేస్తున్నారు. ఈ కోణంలో చూస్తే.. మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు, దాని కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టును చేపట్టాలనుకుంటున్నారా? అనే అనుమానాలను సాగునీటి రంగ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. కమీషన్ల కోసమే భారీ ప్రాజెక్ట్‌లు చేపడుతున్నారన్న అనుమానాలను సాగునీటి రంగ నిపుణులు, విశ్లేషకులు నైనాల గోవర్ధన్ వ్యక్తం చేశారు. దీనిని బలపరిచే విధంగానే ప్రభుత్వ అడుగులు కనిపిస్తున్నాయని సీనియర్ జర్నలిస్ట్ ఒకరు అభిప్రాయపడ్డారు.అవసరం లేకపోయినా భారీ ప్రాజెక్ట్‌లు చేపడుతున్నారంటే అనుమానించాల్సిందేనని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. గతంలో వైఎస్ హయాంలో భారీ ఎత్తున మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల వ్యవహారాలను గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి ఏపీలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో వైఎస్ చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని నాటి ప్రతిపక్ష టీడీపీ ధనయజ్ఞంగా అభివర్ణించింది. దీనిలో లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని ఆరోపించిందని చెబుతున్నారు. ఇప్పుడు టీడీపీ కూడా అదే మార్గంలో వెళుతున్నట్లు కనిపిస్తున్నదని రాజకీయ వర్గాలు ఆరోపిస్తున్నాయి. జలయజ్ఞంలో భాగంగా చేపట్టిన రూ.1.86 లక్షల కోట్ల ప్రాజెక్టులలో భారీ ఎత్తున మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు సంబంధిత కాంట్రాక్ట్ సంస్థలు తీసుకున్నా.. సరిగ్గా పనులు చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల పనులు ప్రారంభించిన దాఖలు కూడా లేవని చెబుతున్నారు. ఆ పేరుతో నిధులు దారి మళ్లించారనే ఆరోపణలు వెలువడ్డాయి. జలయజ్ఞం ప్రాజెక్ట్‌లను కాగ్ కూడా తప్పుపట్టింది. ఆనాడు మేఘా సంస్థపై తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి. కాగ్ కూడా ఆక్షింతలు వేసింది. 2007/08 కాలంలో ఒక్క హంద్రీ నీవా ప్రాజెక్ట్ లోనే రూ. 500 కోట్ల మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చినట్లు నివేదికల్లోనే ఉంది.భారీ ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు 1980 నుంచి అమల్లో ఉన్నాయి. ప్రాజెక్ట్‌కు కావాల్సిన యంత్రాలను కాంట్రాక్టర్లు కొనుగోలు చేయడానికి, మానవ వనరులు సమకూర్చుకోవడానికి,



క్యాంపు నిర్మాణం, తదితర అవసరమైన ప్రారంభ ఖర్చుల కోసం ప్రభుత్వం ముందస్తుగా నిధులు కాంట్రాక్ట్ సంస్థకు ఇస్తూ వస్తున్నది. అయితే.. ఉమ్మడి ఏపీలో వైఎస్ పాలన కాలంలో ఈ మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. చంద్రబాబు ప్రభుత్వం కూడా మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను దుర్వినియోగం చేసినట్లు తరువాత వచ్చిన ప్రభుత్వం చేపట్టిన విచారణలో వెలుగులోకి వచ్చింది.వైఎస్ ప్రభుత్వం నాడు ఇచ్చిన మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను తీవ్రంగా వ్యతిరేకించిన చంద్రబాబు.. నేడు అదే మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను ప్రోత్సహిస్తున్నట్టు కనిపిస్తున్నదని ఆంధ్రా ప్రాంతానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ ఒకరు అనుమానం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి 2014-15లో చంద్రబాబు ప్రభుత్వం ట్రాన్స్‌ట్రాయ్ మరో రెండు కంపెనీల కన్సార్షియానికి రూ. 200 కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చింది. అలాగే మొబిలైజేషన్ ఆఫ్ అడ్వాన్స్ ఇంట్రెస్ట్ కింద రూ.84.43 కోట్లు, పవర్ ప్రాజెక్ట్ సెగ్మెంట్‌లో అడ్వాన్స్ కింద రూ.787 కోట్లు, ఇతర సందర్భాలలో రూ.144.22 కోట్లు, మొత్తంగా రూ.2,346. 85 కోట్లు ఎక్కువగా చెల్లింపులు చేసినట్లు నిపుణుల కమిటీ నాడు తేల్చింది. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం.. నవయుగ కంపెనీకి అడ్వాన్స్ గా ఇచ్చిన రూ.780 కోట్లను రికవరీ చేయాలని నిర్ణయం తీసుకున్నది. కాగ్ ఆడిట్ రిపోర్ట్ ప్రకారం నవయుగ కంపెనీ నుంచి రూ.428.98 కోట్లు ఇంకా రికవరీ కాలేదని స్పష్టమవుతున్నది.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తాజాగా బనకచర్ల ప్రాజెక్ట్ పై మొండిగా ముందుకు వెళుతున్న తీరు కూడా మొబిలైజేషన్ పేర దండుకోవడానికే అన్న అనుమానాలను ఆంధ్రా ప్రముఖుడొకరు వ్యక్తం చేశారు. వైఎస్ జలయజ్ఞాన్ని తీవ్రంగా వ్యతిరేకించి లక్ష కోట్ల దోపిడీ అని ప్రచారం చేసిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరం ప్రాజెక్ట్‌లో మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రాయలసీమకు అవసరం లేని ఈ ప్రాజెక్ట్‌ను భారీగా చేపట్టడంలో ఉద్దేశం ఇదేనని అంటున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించాలన్న ఉద్దేశం కన్నా ముందుగానే 30 శాతం అడ్వాన్స్ తీసుకుంటే భారీగా లబ్ధిపొందవచ్చుననే ఆలోచనే ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోందన్న సందేహాలను ఆయన వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టు నిర్మాణంపై వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ వద్ద, ఆ తర్వాత టీడీపీ హయాంలో చంద్రబాబు వద్ద ఒక బడా కాంట్రాక్టర్ ప్రతిపాదనలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. కేంద్రం నుంచి అన్ని రకాల అనుమతులు తెప్పించే బాధ్యత కూడా తానే తీసుకుంటానని చెప్పినట్టు ప్రచారం జరుగుతున్నది. ఇది కూడా కొనసాగించే ప్రాజెక్టు కాదని, మొబిలైజేషన్ అడ్వాన్స్‌లతోనే ఆగిపోయేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 30 శాతం మొబిలైజేషన్ అడ్వాన్స్ నుంచి అధికార పక్షం 10 శాతం, ప్రతిపక్ష పార్టీ 5 శాతం పంచుకుంటాయని, మిగిలినది కాంట్రాక్ట్ సంస్థ ఉంచుకుంటుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది. మొత్తంగా తట్టెడు మట్టి పోయకుండా సుమారు 15వేల కోట్లు కొల్లగొట్టేందుకు జరుగుతున్న ప్రయత్నంగా సాగునీటి నిపుణులు ఈ ప్రాజెక్టును అభివర్ణిస్తున్నారు. ఆ తర్వాత కూడా ప్రాజెక్టుపై కేసులు దాఖలైనా.. తమకేమీ నష్టం ఉండదనే ఆలోచనగా ఈ వ్యవహారం కనిపిస్తున్నదని ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రముఖుడొకరు అనుమానం వ్యక్తం చేశారు.

# మూఢ విశ్వాసాలు సంస్కృతిలో భాగమా?



హైదరాబాద్,ప్రతి జాతికి తమవైన ఆచార సంప్రదాయాలు, జీవనవిధానం ఉంటాయి. మానవ జాతి పురోగమనంలో భాగంగా ఏదో ఒక బలమైన సందర్భంలో ఓ కొత్త పద్ధతి వారి వ్యవహారశైలిలో కలిసిపోయింది. చెరువు కట్ట బలంగా ఉండటానికి ఒక దేవతను పూజించాలనో, ప్రజలు రోగాల బారిన పడకుండా ఒక దేవుడు కాపాడుతాడనో.. అనే జనం నమ్మిక ఒక ఆచారంగా మారిపోతుంది. ఇలాంటి ఆచరణలన్నీ జాతిసంస్కృతిలో భాగంగా పరిగణింపబడుతున్నాయి. ఈ విధానాలు అన్నీ ఆ జాతి గుర్తింపుగా పాటించడానికి తప్ప జీవన ఉన్నతికి తోడ్పడిన దాఖలాలు లేవు. ఆ ఆచరణలో భాగంగా నిర్వహించే పూజలు, బలులు, శాంతులు లాంటివన్నీ నమ్మికలో భాగమే. ఒక ఆచారం పుట్టుక వెనుక ఉన్న కథ వాస్తవమా లేక పుక్కిటి పురాణమా అనేది ఇప్పుడు అసందర్భం అయింది.ఏ మతంలోని ఏ ఆచారమైనా, పండుగ అయినా, జాతర అయినా ఓ కట్టుకథ నుంచి పుట్టిందే. ప్రజల ఐక్యత కోసమో, సామాజిక ప్రయోజనం కోసమో, ఒక మత విస్తరణ కోసమో, కొత్త దేవుడి ప్రచారం కోసమో, ఓ సాధువు గౌరవార్థమో వీటిని ఆరంభించి ఉండచ్చు. ప్రజలు అప్పులు చెల్లించడంలో అలసత్వం, మొండితనం ప్రదర్శిస్తున్న సమయంలో సత్య హరిశ్చంద్ర కథ సృష్టింపబడిందని ఓ వాదన ఉంది. భార్య బిడ్డలను అమ్మైనా అప్పు కట్టాలని, అందువల్ల దేవుడు ప్రసన్నం అవుతాడని ఆ కథ ప్రచారం చేసింది. స్వాతంత్ర్య పోరాటంలో జనం ఐక్యంగా కదిలేందుకు బాలగంగాధర తిలక్ వినాయకుడి నవరాత్రులు, నిమజ్జనం మొదలెట్టారని అంటారు. అదే విధంగా హోలీ, బతుకమ్మ, బోనాలు లాంటి సామూహిక పండుగల ఆరంభం వెనుక ఓ పురాణ నేపథ్యమో, సామాజిక ఏకీకరణ లక్ష్యమో ఉండి ఉంటుంది.దసరా రోజున పాలపిట్టను చూడడం ఓ శుభసూచకంగా, జమ్మి ఆకును పెద్దలకు పంచి వారి ఆశీర్వాదం తీసుకోవడం గౌరవంగా భావిస్తుంటారు. అయితే ఈ ఆచార వ్యవహారాలు కూడా ప్రజల జీవన విధానాల్లో భాగంగా, సామరస్యంగా, ప్రశాంతంగా పాటించబడాలి. సంస్కృతి పేరిట కొంత మూఢత్వం ప్రచారం అవుతోంది. అస్తిత్వం, వివక్ష అనే విమర్శతో ఈ ఆచారాలను ప్రయోజనాల కోసం వాడుకోకూడదు. ప్రజలు సాధారణ ధోరణిలో జరుపుకునే ఈ పర్వాలకు ప్రభుత్వ నిర్లక్ష్యం లాంటి పదజాలాన్ని జోడించకూడదు. ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేయడం వల్ల ఇవి రాజకీయాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఒక జాతి ఆచారాలు, పండుగల నిర్వహణ ప్రభుత్వ బాధ్యత కాదు. దాని కోసం ఖజానా నిధులు, అధికార యంత్రాంగ వినియోగం అనవసరం. వాటికి ఆయా జాతుల ప్రజలే సొంత వనరులతో జరుపుకుంటారు.తరతరాలుగా ఇలాగే అవి కొనసాగుతున్నాయి. బతుకమ్మ తెలంగాణ మహిళల ఇష్టమైన పండుగ. పూలతో బతుకమ్మను పేర్చి చుట్టూ తిరుగుతూ పాటలు పాడడం ఓ సాంస్కృతిక సమారోహం. ఆ పాటల్లో స్త్రీల జీవితాలకు చెందిన గొప్ప సాహిత్యం ఉంది. ఆ పండుగ ఎలా పుట్టిందీ అనడానికి ఎన్ని కథనాలున్నా అవన్నీ అప్రస్తుతం. కొత్త బట్టలు, ఆట పాటలు, పుట్టింటికి ప్రయాణం, బంధుమిత్రుల ప్రేమపూర్వక ఆలింగనాలు, సుఖదుఃఖాల ప్రస్తావనలు ఇవన్నీ ఆడజన్మకు ఏడాదికోసారి దొరికే అపురూప కానుకలు. ఇవి చాలు బతుకమ్మను కొలవడానికి. తెలంగాణ వచ్చాక ఏర్పడ్డ ప్రభుత్వం జనాన్ని ఆకట్టుకునేందుకు బతుకమ్మను ప్రభుత్వం తరపున నిర్వహించడం మొదలుపెట్టింది. స్టేడియంలో వేలాది మంది మహిళలతో బతుకమ్మ ఆటలు ఏర్పాటు చేసింది. బుక్ రికార్డుల కోసం ఊర్లో చేసుకొనే పండుగను నగర వీధుల్లోకి తెచ్చింది.ఆఫీసుల్లో ఉద్యోగినులతో వాటి నిర్వహణ చేపట్టింది. నోరారా పాడే బతుకమ్మ పాటలను డీజే సౌండ్ గా మార్చింది. చప్పట్లు కొడుతూ ఆహ్లాదంగా సాగే తంతును దాండియా స్థాయికి తీసుకెళ్లింది. రాష్ట్ర నిధులను వెచ్చించి ప్రభుత్వం చేస్తున్న బతుకమ్మ వల్ల పండుగ అసలు రూపం కనుమరుగు అవుతోంది.బోనాలు జంట నగరాల్లో సాగే సామూహిక పర్వం. వాటి నిర్వహణ పిల్లలు జడుసుకొనేలా ఉంటుంది. వాయిద్య చప్పుళ్లతో నగరం మారుమోగిపోతుంది. బోనాలు ముగింపుగా 'రంగం' అనే భవిష్యవాణి పలికే కార్యక్రమం ఉంటుంది. నగరానికి చెందిన ఒక జోగిని కుటుంబంలోని స్త్రీలు వారసత్వ రీతిలో ఈ భవిష్యవాణిని వినిపిస్తున్నారు. మహంకాళి దేవత ఆవహించి ఆమెతో ఈ వాణిని పలికిస్తుందని భక్తుల నమ్మకం. ఈసారి ఆమె నోటి వెంట 'తనకు రక్తం చూపించకపోతే ఊరుకోను' అని మాట వినవచ్చింది. కొంతకాలంగా ఆ ఆలయంలో కోడి, మేక లాంటి జంతు బలులను నిషేధించారట. దానికి కోపగిస్తూ 'నాలుగు కాళ్ల లేదా చిన్న జీవి అయినా సరే.. కొద్దిగానైనా రక్తం చూపించాలి' అని ఆ మాతంగి పలికారు. దేవత ఆవహింపు అనే దానిని విజ్ఞానశాస్త్రం ఒప్పుకోదు.ఇది ప్రజల భక్తి విశ్వాసాలకు సంబంధించిన విషయం. అయితే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓ మంత్రి చివరగా మాట్లాడుతూ నిషేధించిన జంతు బలుల గురించి ప్రభుత్వం పరిశీలిస్తుందని, భవిష్యవాణిలో చెప్పినట్లుగా అన్ని జాగ్రత్తలు చేపడతామని అన్నారు. అలా రక్తం చూపించే బాధ్యతను మంత్రి తీసుకోవాల్సింది కాదు. ఈ మధ్య నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి నీళ్లు విడిచినప్పుడు ప్రభుత్వం తరపున మంత్రి కృష్ణమ్మకు సారె సమర్పించినట్లు వార్తల్లో వచ్చింది. నదిని స్త్రీగా భావించి చీర, గాజులు, పసుపు కుంకుమలు ఆ నీటిలో వేయడం తెలంగాణ సంప్రదాయం. దానిని ప్రభుత్వ కార్యక్రమంలో భాగం చేయడం అసంబద్ధం. అశాస్త్రీయ, మూఢ నమ్మకాలను నమ్మడమనేది ప్రజల వ్యక్తిగత విషయం.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

న్యూఢిల్లీ, బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు- ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు- ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు- నమోదు చేసుకున్నట్లు- అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

## మంత్రుల మధ్య ఏం జరిగింది?

హైదరాబాద్,ఉమ్మడి నల్గొండ జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల మధ్య ముందు నుంచి కాంగ్రెస్‌లో ఆధిపత్యపోరు నడుస్తూ వచ్చింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లకు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సీన్ మారినట్లు కనిపించింది. ఏకంగా ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడ్డ ఆ ఇద్దరు నేతలు.. తర్వాత మంత్రులుగా కలిసి నడవడంతో క్యాడర్లో మునుపెన్నడూ లేని ఉత్సాహం కనిపించింది. అయితే ఇటీవల మళ్లీ పాత సీన్లు రిపీట్ అవుతున్నాయా? మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిల తిరిగి గ్యాప్ పెరిగినట్లు కనిపించడానికి కారణమేంటి? అసలు వారి మధ్య ఏం జరిగిందనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

రాష్ట్ర రాజకీయాల్లో తమదైన మార్క్ చూపించే ఉత్తమ్, కోమటిరెడ్డి

ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేతలు, అత్యంత కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు రాష్ట్ర రాజకీయాల్లో తమ మార్క్ చూపిస్తుంటారు. ఇద్దరు కూడా తెలంగాణ ఏర్పాటు తర్వాత పదేళ్లకు కాంగ్రెస్ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడ్డారు . ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి వారిద్దరి మధ్య జిల్లాలో ఆధిపత్య పోరు కొనసాగేది. అయితే ఉప్పు -నిప్పులా వ్యవహరించ ఉత్తమ్ , కోమటిరెడ్డిలు మారిన పరిస్థితుల్లో ఒకటయ్యారు. ఇరిగేషన్ %ఢ% సివిల్ సప్లై మంత్రి గా ఉత్తమ్ ,R&B మంత్రి గా కోమటిరెడ్డి ఇద్దరు కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారు.

పరస్పరం టైగర్ అని ప్రశంసించుకున్న మంత్రులు

జిల్లాలో ఏ కార్యక్రమం జరిగినా, కలిసి రివ్యూలు నిర్వహిస్తూ.. ఎప్పుడూ లేనంత సఖ్యతగా ఉంటూ ముందుకు వెళ్తున్నారు. జిల్లా మీటింగ్‌లలో ఉత్తమ్ ఎప్పుడు సంబోధించినా కోమటిరెడ్డిని టైగర్ కోమటిరెడ్డి వెంకటటడ్డి అని సంభోదిస్తున్నారు. అందుకు కోమటిరెడ్డి తాను కాదు టైగర్ శాఖాపరంగా వరుస కార్యక్రమాలు నిర్వహిస్తూ సక్సెస్ అవుతున్న కోమటిరేడ్డే నిజమైన టైగర్ అని ప్రశసిస్తుండటం జిల్లా కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహం నింపుతోంది. ఆ ఇద్దరు దిగ్గజాలు అంతలా కలిసి, మెలిసి ఉండటం తో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ క్యాడర్ లో జోష్ మరింత పెంచుతోంది.

కీలక కార్యక్రమాలకు హాజరు కాని కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అయితే తాజాగా నాగార్జున సాగర్ గేట్లు తెరవడంతో పాటు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలో రేషన్ కార్డుల పంపిణీకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాకపోవడం చర్చనీయంశంగా మారింది. ఆ ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు సంబంధించి రెండు రోజుల క్రితమే ఇద్దరు మాట్లాడుకొని టూర్ షెడ్యూల్ ని ఖరారు చేసుకున్నారంట. ఉదయం 9 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి బయలు దేరి సాగర్ డ్యామ్ గేట్లు తెరిచి పెద్దవూర , హుజూర్ నగర్ ,నకిరేకల్ ,భువనగిరి ,ఆలేరు నియోజకవర్గాలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరు అవ్వాలని ప్రోగ్రాం ఫిక్స్ చేసుకున్నారంట.

ఎయిర్ పోర్టుకు గంట ఆలస్యంగా వచ్చిన ఉత్తమ్

అందుకనుగుణంగానే మంత్రి కోమటిరెడ్డి టైం ప్రకారం బేగంపేట చేరుకున్నారు. కానీ ఉత్తమ్ ఫివర్ తో బాధపడుతూ గంట ఆలస్యంగా ఎయిర్ పోర్టుకు వచ్చారు. ఉత్తమ్ ఆలస్యంగా రావడంపై మంత్రి కోమటిరెడ్డి కొంత అసహనానికి గురయ్యారట. ఇంత ఆలస్యమేంటి? 9 గంటలకు షెడ్యూల్ ఇచ్చారు. నేను సీనియర్ మంత్రిని, ఇదేం పద్ధతంటూ పార్టీ నేత, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముందు తన అసంతృప్తిని వ్యక్తం చేశారంట. గంటపాటు ఎయిర్‌పోర్ట్లులో వేచిచూసిన తర్వాత..పర్యటనకు రావడంలేదని చెప్పి ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లిపోయారట కోమటిరెడ్డి. దీంతో ఉత్తమ్ మరియు లక్ష్మణ్ మాత్రమే నాగార్జునసాగర్‌కు వెళ్లి గేట్లు ఎత్తే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఘటన నల్లగొండ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలను మరోసారి బయటపెట్టినట్లైందంటున్నారు.

కోమటిరెడ్డి గైర్హాజరుతో క్యాడర్‌లో గందరగోళం

కోమటరెడ్డి అసహనం వ్యక్తం చేసిన విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ ఇంటి నుంచి ఎయిర్ పోర్ట్ కి వచ్చేప్పుడు ఫోన్ చేసినా కోమటిరెడ్డి రెస్పాండ్ అవ్వలేదంట. ఇక చేసేదేమి లేక ఇంచార్జ్ మంత్రి లక్షణ్, ఉత్తమ్ కలిసే జిల్లాలో పర్యటించి ప్రభుత్వ అధికార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాగర్ ఎడమ కాలువ నీటి విడుదలకు కానీ, సాగర్, నకిరేకల్, భువనగిరి, ఆలేరులో రేషన్ కార్డుల

# షర్మిల ప్లేస్ లో ఆమెకు పీసీసీ పగ్గాలు ?



అమరావతి,ఏపీలో పీసీసీకి కొత్త సారధి వస్తారా అంటే ప్రచారం మాత్రం అలాగే ఉంది. 2024 జనవరిలో షర్మిలను ఏపీసీసీ చీఫ్ గా ఎంపిక చేశారు. ఆమె 2021లో తెలంగాణాలో వైఎస్సార్ టీపీని స్థాపించారు. ఆమె తన పార్టీని 2023 చివరిలో కాంగ్రెస్ లో విలీనం చేశారు. దానికి ఫలితంగా ఆమెకు ఏపీలో పార్టీ పగ్గాలు అప్పగించారు. ఆమె వల్ల కాంగ్రెస్ కి ఏ మాత్రం లాభం కలగలేదు కానీ టీడీపీకి భారీగా రాజకీయ లబ్ది చేకూరింది. చెల్లెమ్మ సెంటిమెంట్ పండి రాయలసీమ వ్యాప్తంగా వైసీపీ ఓటు బ్యాంకు కొట్టుకుని పోయింది. ఆ మేరకు టీడీపీ కూటమి గణనీయంగా లాభపడింది.

ఏ మాత్రం ఎత్తిగిల్లని పార్టీ :

ఇక 2024 జూన్ లో ఫలితాలు వచ్చిన తరువాత ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. పదిహేను నెలలుగా ఏపీలో పాలన సాగిస్తోంది. వైసీపీ ప్రతిపక్షంలోకి వచ్చింది. అయితే వైసీపీ అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల ఎంచుకున్న రాజకీయ వ్యూహం కరెక్ట్ గా ఉంది. అధికార పార్టీని ఆమె విమర్శిస్తూ కాంగ్రెస్ ఆశలను హైప్ కి పెంచారు. కానీ వైసీపీ ఓటమి తరువాత కూడా ఆ పార్టీనే టార్గెట్ చేయడంతో ఆ పార్టీ గ్రాఫ్ ఏ మాత్రం పెరగలేదు. పైగా మరింతగా ఇబ్బందుల్లో పడింది.

సీనియర్లంతా సైలెంట్ :

కాంగ్రెస్ లో చాలా మంది సీనియర్ నేతలు ఉన్నారు. వారిలో ఎంపీలుగా కేంద్ర మంత్రులుగా రాష్ట్ర మంత్రులుగా చేసిన వారు అనేక మంది ఉన్నారు. వారంతా కాంగ్రెస్ పార్టీ మీద మమకారంతో ఇంకా కొనసాగుతున్నారు. వారిని కలుపుకుంటూ కాంగ్రెస్ అజెండాని జనంలో ఉంచాల్సిన షర్మిల ఆ విషయంలో వెనుకబడ్డారు అని అంటున్నారు. జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమికి ఇండియా కూటమి వ్యతిరేకంగా పోరాటం చేస్తోంది. ఏపీలో కూడా అదే తీరున ఎన్డీయే ప్రభుత్వం మీద దూకుడుగా పోరాటం చేయాల్సి ఉండగా షర్మిల ఎందులో సరైన వ్యూహాలను ఎంచుకోలేకపోతున్నారు. దాంతో సీనియర్లు సైలెంట్ అయ్యారు.

కొంతకాలంగా అదే చర్చ :

కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా పీసీసీ చీఫ్ మార్పు అన్న దాని మీదనే చర్చ సాగుతోంది షర్మిల ఎంతకాలం కొనసాగితే అంతకాలం కాంగ్రెస్ కి ఇబ్బందే అని పార్టీ నేతలు ఢిల్లీ స్థాయిలో ఫిర్యాదులు చేస్తూ వస్తున్నారు అని ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పెద్దలు కూడా ఏపీలో పార్టీ విషయంలో సీరియస్ గానే అలోచనలు చేస్తున్నారు అని అంటున్నారు. ఈ విధంగా వారు షర్మిల ప్లేస్ లో కేంద్ర మాజీ మంత్రి బీసీ నేత అయిన కిల్లి కృపారాణీని ఎంపిక చేస్తున్నారు అని ప్రచారం అయితే సాగుతోంది.

ధీటైన మహిళా నేతగా :

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన కిల్లి కృపారాణి వైద్యురాలిగా సుప్రసిద్ధురాలు. సేవా కార్యక్రమాలను కూడా ఆమె జిల్లాలో నిర్వహించడం ద్వారా కాంగ్రెస్ అగ్ర నేతల దృష్టిలో పడ్డారు వైఎస్సార్ 2003లో పాదయాత్ర చేస్తున్నపుడు ఆమె పార్టీలో చేరారు. అలా వైఎస్సార్ ప్రోత్సాహంతో ఆమె రాజకీయంగా ఎదిగారు 2004లో ఆమె తొలిసారిగా శ్రీకాకుళం ఎంపీ స్థానానికి పోటీ చేసి అప్పటి టీడీపీ సిట్టింగ్ ఎంపీ కింజరాపు ఎర్రన్నాయుడు మీద ఓటమి చెందారు అయితే 2009లో ఆమె అదే ఎర్రన్నాయుడుని ఓడించి జెయింట్ కిల్లర్ అనిపించుకున్నారు.

సమర్ధవంతురాలుగా పేరు:

ఉన్నత విద్యావంతురాలిగా బలమైన కాళింగ సామాజిక వర్గానికి చెందిన మహిళగా జిల్లాలో ఉన్న ఆమె ప్రతిభను మెచ్చి యూపీయే టూ ప్రభుత్వంలో ఆమెకు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పదవిని ఇచ్చారు. ఇక 2014లో సైతం ఆమె ఇతర పార్టీల నుంచి ఆహ్వానం వచ్చినా కాంగ్రెస్ నుంచే పోటీ చేశారు. అయితే 2019 ఎన్నికల ముందు మాత్రం వైసీపీలో చేరారు. అయితే అయిదేళ్ల వైసీపీ ఏలుబడిలో ఆమెకి ఏ విధమైన పదవులూ దక్కలేదు.దాంతో ఆమె తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2024లో ఆమె టెక్కలి అసెంబ్లీ నుంచి పోటీ చేశారు. రాహుల్ గాంధీతో నేరుగా పరిచయం ఉన్న వారు కావడంతో పాటు ప్రజా సమస్యల మీద పోరాటం చేసే నేర్పు క్యాడర్ కి దగ్గరగా ఉండే ఓర్పు అన్నీ ఆమెకు ఉన్నాయని భావిస్తున్న హై కమాండ్ ఆమెకు పీసీసీ పట్టం కట్టబెడతారు అని ప్రచారం అయితే సాగుతోంది. అదే కనుక జరిగితే షర్మిల మాజీ అవుతారని అంటున్నారు. ఈ ప్రచారంలో నిజమెంత ఉందో చూడాల్సిందే.

# బీజేపీ అధ్యక్షుడిగా యోగి?



న్యూఢిల్లీ,ఇపుడు ఎక్కడ చూసినా యోగీ ఆదిత్యనాథ్ పేరు మారుమోగుతోంది. బీజేపీకి ఆయన ఆశాకిరణంగా కనిపిస్తున్నారు అని అంటున్నారు. మీడియాకు పెద్దగా రాని యోగి ఇపుడు మీడియాలో తెగ నలుగుతున్నారు. ఇదంతా ఎందుకు ఏమిటి అన్నదే చాలా ఆసక్తిని కలిగిస్తోంది. మోడీ ప్రధానిగా ఉండగానే యోగీ పేరు వారసుడిగా తెర పైకి వస్తోంది. మోడీ చేతిలో ఇంకా నాలుగేళ్ళ పాటు అధికారం ఉంది. మరి యోగీని జాతీయ రాజకీయాల్లోకి ఎపుడు తీసుకుని వస్తారు అంటే దానికే ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహ రచన సాగుతోంది అని అంటున్నారు.

బీజేపీ అధ్యక్ష పీఠంపైన :

బీజేపీ అధ్యక్ష పీఠాన్ని ఎందరో ఉద్దండులు అధిరోహించారు. వాజ్ పేయ్ అద్వానీ, మురళీ మనోహర్ జోషీ వంటి వారు పార్టీ సారధ్యాన్ని నిర్వహించారు. ఇపుడు జాతీయ అధ్యక్ష పీఠం అయితే కొత్త నేత కోసం ఎదురుచూస్తోంది. జేపీ నడ్డా కాలపరిమితి ముగిసిపోయింది అయినా ఆయనే కంటిన్యూ అవుతున్నారు. మరి కొత్త సారధిగా ఎవరు వస్తారు అన్న దాని మీద చర్చ అయితే తీవ్రంగానే ఉంది. ఈ నేపధ్యంలో యోగీ పేరు ఈ కీలక పదవి విషయంలో వినిపించడం విశేషం.

బీజేపీ ఆర్ఎస్ఎస్ మధ్య గ్యాప్ :

ఆర్ఎస్ఎస్ మాతృ సంస్థ. బీజేపీ నేతలు అంతా దాదాపుగా అందులో నుంచి వచ్చిన వారే ఉంటారు.అలాంటి ఆర్ఎస్ఎస్ బీజేపీలకు మధ్య గ్యాప్ ఉందా అంటే జరుగుతున్న పరిణామాలు అలాగే ఉన్నాయని అంటున్నారు. మరో వైపు చూస్తే ఆర్ఎస్ఎస్ బీజేపీల మధ్య విభేదాలు అంటూ వస్తున్న వార్తలు అయితే బీజేపీని కలవరపెడుతున్నాయి. ఇక ఆర్ఎస్ఎస్ కి మోడీని దింపేయాలని ఉందని కూడా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. నిజంగా మోడీకి ఆర్ఎస్ఎస్ కి మధ్య అంత అంతరం ఎందుకు ఏర్పడింది అన్నది మరో చర్చగా ఉంది.

మోడీకి వయసు దెబ్బ :

ఈ మధ్యనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవంత్ ఒక సంచలన ప్రకటన చేశారు. 75 ఏళ్ళు నిండిన వారు రాజకీయాల నుంచి హుందాగా తప్పుకోవాలని ఆయన అందులో సూచించారు. మోడీకి చూస్తే సెప్టెంబర్ తో 75 ఏళ్ళు పూర్తి అవుతాయి. దాంతో ఆయన మీదనే గురి పెట్టి మరీ ఈ తరహా ప్రకటన చేసి ఉంటారా అన్న చర్చ సాగుతోంది. ఇక 75 ఏళ్ళకు రాజకీయాలకు దూరం అన్న నిబంధన గతంలో బీజేపీలో పెట్టి పెద్ద నాయకులు చాలా మందిని పక్కన పెట్టేశారు. మోడీ వచ్చిన తరువాతనే అది జరిగింది. మరి బీజేపీలో నిబంధనలు అన్నీ అందరికీ సమానంగానే ఉండాలని ఆర్ఎస్ఎస్ అంటోంది అని చెబుతున్నారు.

అమిత్ షా తోనూ పడదా :

ఇంకో వైపు చూస్తే ఆర్ఎస్ఎస్ కి కేంద్ర మంత్రిగా ఉన్న అమిత్ షాకి కూడా పడటం లేదు అన్న వార్తలు వినవస్తున్నాయి. కేంద్రంలో మోడీ ప్రధానిగా ఉన్నా ప్రభుత్వంలో అసలైన చక్రం తిప్పుతోంది అంతా అమిత్ షాయే అన్నది కూడా ప్రచారంలో ఉంది. ఇక పార్టీ సైతం అమిత్ షా నియంత్రణలోనే చాలా ఏళ్ళుగా ఉంది ఈ విధంగా అత్యంత శక్తిమంతుడుగా అమిత్ షా కాషాయ దళంలో ఉన్నారు అయితే బీజేపీ సిద్ధాంతాల ప్రకారం చూస్తే వ్యక్తులు ఎపుడూ బలవంతులుగా ఉండరు, వ్యవస్థ మాత్రమే బలంగా ఉంటుంది. దానికి భిన్నంగా బీజేపీ పోకడలు సాగడంతోనే అమిత్ షాతోనూ ఆర్ఎస్ఎస్ కి పడడం లేదని అంటున్నారు.

ఢిల్లీ సీఎం దగ్గర మొదలు :

ఢ్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాకు చాన్స్ వచ్చింది. అది ఎలా అంటే ఆర్ఎస్ఎస్ వల్లనే అని అంటున్నారు. నిజానికి ఈ కీలక పదవి విషయంలో మోడీ అమిత్ షా ఆలోచనలు వేరుగా ఉన్నాయని చెబుతున్నారు బీజేపీలో ఉన్న వారిలో ఒకరిని ఎంపిక చేయాలని మోడీ అమిత్ షా చూస్తే ఆర్ఎస్ఎస్ చక్రం తిప్పి రేఖా గుప్తాకు దక్కేలా చూసింది. అది ఒక ఎపిసోడ్ మోడీ షా వర్సెస్ ఆర్ఎస్ఎస్ గా సాగింది అని అంటున్నారు

బీజేపీ పీఠం పైన చిక్కుముడి :

బీజేపీ జాతీయ అధ్యక్ష పీఠం మీద ఎవరిని కూర్చోబెట్టాలి అన్న దాని మీద భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ అయితే సంఘ్ నుంచి వచ్చిన వారికే ఇవ్వాలని అంటోంది. బీజేపీ పెద్దలైన మోడీ అమిత్ షా మదిలో వేరే పేర్లు ఉన్నాయట. ఒక మహిళను తెచ్చి ఆ పదవిలో కూర్చోబెడితే సంఘ్ ని ఆ విధంగా నియంత్రించగలమని మోడీ షా వ్యూహరచన చేస్తున్నారు అని అంటున్నారు. అయితే ఇపుడు మరో ప్రచారం వెలుగు చూస్తోంది.యూపీ వంటి దేశానికి గుండెకాయ లాంటి పెద్ద స్టేట్ కి సీఎం గా ఉన్న యోగీని తప్పించాలని చాలా కాలంగా మోడీ షాలు చూస్తున్నారు అని ప్రచారంలో ఉంది ఇపుడు ఆయననే ఏకంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడిని చేయడం ద్వారా ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ప్లాన్ అమలు చేయాలని చూస్తున్నారుట. ఆర్ఎస్ఎస్ వ్యక్తి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అన్న సంఘ్ మాట నెగ్గించినట్లు అవుతుంది అలాగే యూపీ సీఎం పదవి నుంచి యోగీని తప్పించినట్లు అవుతుందని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. మరి ఈ ప్రచారం కనుక నిజమైతే మాత్రం యోగీ యూపీకి టాటా చెప్పేయాల్సిందే అని అంటున్నారు.

# కేసీఆర్,హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

వికారాబాద్,బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు-రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం




కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ-పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# జగన్‌ను ఆపటం మీ తరం కాదు



అమరావతి,ఇచ్చిన హామీల ప్రక్రియ సంగతి మర్చిపోయి జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని, 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు జగన్ నామ జపం చేస్తున్నారని వైసీపీనేత, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు.. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. .. చిట్టి నాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందన్నారు.. జగన్ ను ఆపటం మీ తరం కాదు.. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది.. మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఇష్టానుసారం పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు.. రాజధాని, పోలవరం నిర్మాణం సంగతి మర్చి పోయారని మండిపడ్డారు.. తమ మంత్రి వర్గంలో ఉన్నవాళ్ళు జైళ్లకు పంపుతున్నారు.. అయితే ఏమవుతుంది.. రేపు మావాళ్ళు అధికారంలోకి వచ్చాక మా వాళ్ళు ఇదే చేయమంటారు కదా..? అన్నారు.. కొంతమంది ఐపీఎస్ అధికారులపై టీ-డీపీ అధికారంలోకి అక్రమ కేసులు పెట్టిందని.. మీరేమీ అతీతులు కాదన్నారు. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని.. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.. లోకేష్ ఇప్పుడు హై క్యాష్.. అధికారం మూన్నాళ్ళ ముచ్చట అని తెలుసుకోవాలన్నారు.. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారం మాట్లాడారని మీ అభియోగం.. ఆయన మీద కేసులు పెట్టారు కదా.. ఎందుకు దాడి చేశారు.. మా నాయకుడ్ని మేం పరామర్శకు తప్పేంటి. వాళ్ళు నేరారోపణ చేయబడిన వ్యక్తులు తప్ప నేరస్తులు కాదు.. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైల్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలా విన్నాం.. ఈశ్వర్ కు వీళ్లకు జరిగిన లావాదేవీలపై సెటిల్మెంట్ కోసం సింగపూర్ వెళ్ళారు.. డౌట్ ఉంటే కనుక్కోవాలి.. డిస్టిల్లరి కంపెనీ లు ఏమి కొనుక్కుంటే ఎవరికి సంబంధం.. కట్టు-కదలతో వైసీపీ వాళ్లను వేధిస్తున్నారు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలులో ఉన్న సమయంలో ప్రజాధారణకు ఇప్పుడు ఉన్న ప్రజాదరణకు చాలా తేడా ఉంది.. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదు.. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్థితి మాకు లేదు.. జనం రాకపోతే అసలు లాఠీఛార్జ్ ఎందుకు చేశారు.. హోం మంత్రి గారు సమాధానం చెప్పాలి.. వాళ్ళు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారు.. చంద్రబాబు మా తోకలు కట్ చేయటం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి.. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా నమ్మరు.. గతంలో వైఎస్ మీద ఇప్పుడు జగన్ మీద వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు.. టీ-డీపీ హయాంలో మామీద పెట్టిన కేసులు ఒక్కటి నిలబడ్డా నన్ను అడగండి.. ఒక్క కేసు కూడా నిలబడదు.. అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# లోక నాయకుడు కమల్ హాసన్.. లోక మాయకుడు చంద్రబాబు..!



అమరావతి,సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆయన..చంద్రబాబు నాయుడు.. కమల్ హాసన్‌ను మించిపోయారని సెటైర్లు వేశారు.. లోక నాయకుడు కమల్ హాసన్ అయితే.. లోక మాయకుడు చంద్రబాబు అని.. దశవతారాలు చంద్రబాబు.. బాబు ఏక్ నెంబర్, బేటా దస్ నెంబర్ అంటూ.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌పై హాట్ కామెంట్లు చేశారు.. ఇక, మామను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు సీఎం అయ్యారు అంటూ మరోసారి దుయ్యబట్టారు అమర్నాథ్..గత రెండు రోజులుగా చంద్రబాబు, లోకేష్ లు.. వైఎస్ జగన్ పై, వైసీపీపై పడి ఏడుస్తున్నారు.. సింగపూర్ వెళ్లి సాధించింది ఏం లేక.. ఇక్కడ ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తేలిక జగన్ పై పడిపోతున్నారని విమర్శంచారు గుడివాడ అమర్నాథ్.. మంత్రి లోకేష్ బరువు తగ్గాడు తప్ప బుద్ధి పెరగలేదన్న ఆయన.. బాబుని మించి అబద్దాల కోరులా తయారయ్యాడు లోకేష్ అని మండిపడ్డారు.. సింగపూర్ లో ఎవరో ఈమెయిల్ ద్వారా కంప్లైంట్ పెట్టారట.. తీరా ఆ కంప్లైంట్ ఎవరు పెట్టారు అంటే టీడీపీ సానుభూతి పరుడే పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.. ఇవన్నీ కూడా వైసీపీ ఖాతాలో వేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇక, 1995 నుంచి చంద్రబాబుకి సంబంధాలు ఉన్నాయని ఇప్పుడు లోకేష్ చేస్తున్నారు.. మేం ఎప్పుడూ అదే చెప్తున్నాం.. సింగపూర్‌లో బాబు సంబంధాలు ఏంటో అందరికీ తెలుసు అన్నారు అమర్నాథ్.. అక్కడ పెట్టుబడులు తేవడానికి కాదు ఇక్కడ దోచుకుంది అక్కడ దాచుకోవడమే.. అందుకే 58 సార్లు సింగపూర్ వెళ్లారు చంద్రబాబు. సింగపూర్ లో ఈశ్వరన్ వీరికి బిజినెస్ పార్టనర్ కాదా?! అని నిలదీశారు.. ఈ పదిహేను నెలల్లో ఏం సాధించారు?! ప్రజలకు చెప్పండి, బహిరంగంగా చర్చించండి. అదానీ డేటా సెంటర్ గురించి గొప్పలు చెప్పుకుంటున్నావు చంద్రబాబు.. అది రావడానికి కారణం వైసీపీ కాదా?! అని ప్రశ్నించారు.. మేం చేసిన పనులకు నీ గొప్పలుగా చెప్పుకుంటున్నావు.. 974 సముద్ర తీరం ఉంది.. ఈ తీరాన్ని వినియగించోవాలని, అభివృద్ధి చేయాలన్న ఆలోచన మీకు వచ్చిందా?! అని ఫైర్ అయ్యారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్..

## జాతీయ అవార్డు గర్వకారణం: కాసర్ల

హైదరాబాద్,తన పాటకు జాతీయఅవార్డు రావడంపై రచయిత కాసర్ల శ్యామ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎందరో ప్రముఖుల తర్వాత 'ఊరు పల్లెటూరు' పాట రాసిన తనకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అదృష్టంగా భావిస్తున్నానని కాసర్ల శ్యామ్ అన్నారు. ఆయన ఉత్తమ గేయ రచయితగా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ పల్లె వాతావరణం, అనుబంధాల నేపథ్యంలో వేణు యెల్దండి దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బలగం' (ఇశశెగశప

# మాలెగావ్ కేసులో కొత్త విషయాలు

న్యూఢిల్లీ,దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు- మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు- అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను



పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్ధోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com